విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

కార్మికుల వినూత్న నిరసన

విశాలాంధ్ర చింతలపూడి: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్లో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు నాలుగో రోజులు సమ్మెలో భాగంగా నల్ల రిబ్బన్లు కళ్ళకు కట్టుకుని నిరసన తెలియజేశారు .అంగన్వాడి కార్మికులు 25వ రోజు సమ్మెను కొనసాగించారు. మున్సిపల్ అంగన్వాడి కార్మికుల సమస్యల పరిష్కారమయే అంతవరకు ఈ సమ్మెను కొనసాగిస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు గంధం అంజమ్మ ఆర్ మరియమ్మ మల్లేశ్వరి మున్సిపల్ వర్కర్స్ వెలగాడి అనురాధ శ్రీరామ్ వెంకటయ్య ఒడిత్య బాలు పొదిలి చిన్నయ్య మానుకొండ సర్వేశ్వరరావు మరియు దాసు వెలగాడు రాము తదితరులు తెలిపారు ఈ సమ్మె శిబిరాన్ని ఏఐటీయుసి జిల్లా ఉప ప్రధాని కార్యదర్శి తొర్లపాటి బాబు సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సందర్శించారు.

ప్రఖ్యాత శాస్త్రవేత్తలపై విద్యా సదస్సు

విశాలాంధ్ర - గణపవరం: ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తలపై శనివారం విద్యాసదస్సు నిర్వహించినట్లు గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. శనివారం కళాశాల ఆంగ్ల విభాగించే ప్రపంచ శాస్త్రవేత్తల పై ఎనిమిది మంది కాలేజీ విద్యార్థులు న్యూటన్, గలీలియో, ఆల్ఫ్రెడ్, నోబుల్, ఎడిసన్, వంటి శాస్త్రవేత్త గురించి సమాచారం సేకరించి పాయింట్ ద్వారా ప్రజెంటేషన్ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సదస్సుకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సదస్సును నిర్వహించిన ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ టి అక్కిరాజును అభినందించారు. ఈ సదస్సులో బెస్ట్ ప్రజెంటేషన్ చేసిన విద్యార్థులు సత్య ప్రియ, కుమారి, దీపిక, ప్రతిమ, అంజిబాబు, మౌనిక, సత్యవతి, శిరీష మొదలగు వారికి ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్మా చట్ట ప్రయోగం దుర్మార్గం...

విశాలాంధ్ర-చింతలపూడి: అంగన్వాడీ ఉద్యమకారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామని రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గ నిర్ణయాన్ని ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నాం ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్మా చట్ట పరిధిలోకి అంగన్వాడీలు రారని భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాన్ని అణచివేసే వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సమస్యలను గాలికి వదిలి రాజకీయాల్లో నిమగ్నమయ్యారని కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ఎమ్మెల్యేల స్థానాల మార్పినంత మాత్రాన గెలవడం అసాధ్యమని ప్రజాతంత్ర వాదంత ప్రభుత్వ చర్యలను ఖండించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నాలుగో రోజుకు కార్మిక సమ్మె

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటియుసి నాయకత్వాన జేఏసీ కార్మిక సంఘాలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి నాలుగో రోజు చేరింది.ఏలూరు కార్పోరేషన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరంలో శనివారం నాడు ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు కళ్ళకు నల్లరిబ్బను కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షులు కే కృష్ణమాచార్యులు, జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు, ఏఐటియుసి నాయకులు పోలా భాస్కరరావు, యూనియన్ నాయకులు అశోక్, అల్లం పెద్దిరాజు, అంతరాజు ఉమా, తంగేళ్ల ఉమా, మాదుగుల జగదీష్, బంగారు రమణమ్మ, మోజెస్, బట్టు నాగబాబు, ఎలగడ శివకుమార్, తదితరులు శిబిరంలో కూర్చున్నారు.

ఎస్మా ప్రయోగం తగదు

విశాలాంధ్ర -కొయ్యలగూడెం : అంగన్వాడీలు హామీలు నెరవేర్చాలని చేస్తున్న సమ్మె పై ఎస్మా ప్రయోగించడాన్ని పోలవరం మాజీ ఏఎంపీ చైర్మన్ పారేపల్లి రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గత కొద్ది రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు నిరసనలు తెలియజేస్తుంటే వారితో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించకుండా నియంతృత్వ పోకడలతో ఎస్మా ప్రయోగించడం చాలా దారుణం అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇలాంటి చర్యలుకు పాల్పడడం ప్రభుత్వం చేతకాని తనమే అన్నారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 2ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అంగన్వాడీలకు అండగా ఉంటుందని తెలియజేశారు.

చంద్రబాబు సభకు ఏర్పాట్లు పరిశీలన...

విశాలాంధ్ర నరసాపురం: ఆచంట నియోజకవర్గనికి మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబురా...కదలి రా సభకు రానున్నారు. సభకు జన సమీకరణ గురించి రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు సీనియర్ నాయకులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుని ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ మండల గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-ఏలూరు : జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటీలలో ఏలూరు కస్తూరి బా నగరపాలక బాలికోన్నత పాఠశాల విద్యార్థిని పి నందిని పాల్గొనున్నది. ఈనెల 8 నుంచి 12 వరకు రాజస్థాన్ లోని బార్మర్ లో ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జరిగే 14 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో బాస్కెట్ బాలు క్రీడాకారిని నందిని తన ప్రతిభను ప్రదర్శించనున్నది.గత నెల 9 ,10, 11 తేదీలలో చిత్తూరు జిల్లా మదనపల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో నందిని తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయింది. నందిని ప్రస్తుతం ఏలూరులోని కస్తూరిబా నగరపాలిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొంటున్న పి. నందిని కి పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి సునీత, ఫిజికల్ డైరెక్టర్లు కే మురళీకృష్ణ, ఎం వి ఎల్ ప్రసన్న , సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఏసును పరామర్శించిన జనసేన ధర్మరాజు

విశాలాంధ్ర - నిడమర్రు: గ్రామ వాస్తవ్యులు పతివాడ ఏసుకి ఇటీవలకాలంలో హార్ట్‌లో స్టంట్ వేశారు. ఆయనను, మండలంలో పలువురిని కలిసి పరామర్శించిన ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు,ఆయనతో పాటు జనసేన నాయకులు మీసాల హరిబాబు,లంక రాంబాబు, వంగ రఘు, చింతలపాటి బాసి రాజు,వాసు రాజు, గ్రామ జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

నాగిడి సాంబమూర్తి ఆశయ సాధనకు పునరంకితం కావాలి..

విశాలాంధ్ర భీమవరం: తీరప్రాంత భూపోరాట యోధుడు నాగిడి సాంబమూర్తి ఆశయ సాధనకు యువత పునరంకితం కావాలని సిపిఐ పశ్చిమగోదావరిజిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. నాగిడి సాంబమూర్తి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ చేతుల మీదుగా శనివారం నాగిడిపాలెంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన కోనాల భీమారావు మాట్లాడుతూ సాంబమూర్తి గతించి ఇరవై ఏళ్లు దాటిన ఆయన జ్ఞాపకాలను తీర ప్రాంత వాసులు గుండెల్లో దాచుకోవడం ఆనందంగా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన యోధుడు సాంబమూర్తి చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. జనం మధ్య జీవించిన నాయకునిగా ఆయన చిరస్థాయిగా నిలిచి ఉంటారని, వంక సత్యం, సంకు అప్పారావు, యాళ్లబండి, నెక్కంటి సుబ్బారావు తదితరులతో కలిసి సాంబమూర్తి సాగించిన భూపోరాం స్ఫూర్తిదాయకమని వేలాది ఎకరాలను పేదలకు పంచారని కోనాల గుర్తుచేశారు. తీరప్రాంతంలో సాగు, త్రాగు నీరు, విద్యా వైద్యం, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనకు ఆయన ఇతోధిక కృషి చేశారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోనాల కోరారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ ఏ ఆశయ సాధనకు సాంబమూర్తి పనిచేశారో ఆ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. తీర ప్రాంత భూపోరాట యోధునిగా ఆయన నిర్వహించిన ఉద్యమాలు చిరస్మరణీయని అన్నారు. ఎటువంటి ప్రతిఫలాపేక్ష లేకుండా నిస్వార్థంగా బడుగుల అభ్యున్నతి నిరంతరం పనిచేశారని ఎత్తిన జెండా దించలేదని కొనియాడారు. తొలుత ప్రజానాట్యమండలి కళాకారులు మీసారపు లాల్, తిరుమాని కామేశ్వరరావు, తిరుమాని చంటి రాజు, సుందర్రావు, ఛాన్ భాషా, ఎం.సీతా రాంప్రసాద్ ఆలపించిన విప్లవ గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నెక్కంటి సుబ్బారావు, దారిదీపం సంపాదకులు డీవిఎస్ వర్మ, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రానాయక్, సిపిఎం నాయకులు జేఎన్వీ గోపాలన్, అగ్నివన్నె క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బందన పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు ఎం.సీతారాంప్రసాద్, చెల్లబోయిన రంగారావు, సర్పంచ్ నాగిడి దుర్గాభవాని నారాయణస్వామి, ఎంపిటిసి నాగిడి మహాలక్ష్మి సమత రోష్ని, నళిని, నాగిడి తులసీరావు, నాగిడి శాంతమూర్తి, మల్లుల శ్రీనివాసరావు, నెక్కంటి జగదాంబ, సికిలే పుష్పకుమారి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం

ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సిఐటియు జేఏసీ పిలుపు మేరకు శనివారం మున్సిపల్ కార్మికులు నూజివీడు మున్సిపల్ కార్యాలయం నుంచి వెంకటేశ్వర కోవెల మీదుగా చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ చేసి ధర్నా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బుచ్చిబాబు మాట్లాడుతు మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కింద రూ.26వేలు జీతం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమ్మె విరమింపచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సీయల్స్, క్యాజువల్ అమలు చేయని మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఏలూరు జిల్లా మున్సిపల్ కార్మికుల యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు ఎం.విగ్నేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. సమ్మెకు వెళ్ళుటకు ఈ రాష్ట్ర ప్రభుత్వమే ప్రధాన కారణమని రాష్ట్ర ప్రజలు అనారోగ్యానికి గురైతే దానికి ప్రధాన బాధ్యత ప్రభుత్వం వహించ వలసి వస్తుందన్నారు. పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రి సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించకుండా దొడ్డిదారిన పనులు చేయిస్తే సహించేది లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల. పుల్లారావు, సిఐటీయు కార్యదర్శి జి. రాజు మున్సిపల్ కార్మికులు ఎం విజయ్ ఉన్నం ఎలక్షన్ జయరావు, లక్ష్మీ గంగా, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మునిసిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : సమస్యల పరిష్కారం కోరుతూ మునిసిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం కూడా కొనసాగింది. తాడేపల్లి గూడెంలో ఏ.ఐ.టి.యు.సి. అనుబంధ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తమ విధులను బహిష్కరించి సమ్మె శిబిరం వద్దకు చేరుకుని నిరసనలతో హోరెత్తించారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని , కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని , కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్మికులను ఉద్దేశించి ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ ఆరు సంఘాల జెఎసి పిలుపుమేరకు ప్రారంభించిన సమ్మె శనివారం నాలుగోరోజుకు చేరుకున్నదని అన్నారు. పారిశుద్ధ్య పనుల అనుభవం లేని పోటీ కూలీలను పెట్టినా ప్రయోజనం లేదని, వారివల్ల పనులు జరగవని, పారిశుద్ధ్యం మరింత దిగజారిందని, యూనియన్లను చర్చలకు పిలవడం మినహా వేరే మార్గం లేదని అన్నారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు తాడికొండ కనక మహాలక్ష్మి, కార్యనిర్వాహక అధ్యక్షురాలు మండేల్లి జయసుధ, కార్యదర్శి కే. చంద్రరావు , కోశాధికారి కాటమరాజు , కార్యవర్గ సభ్యులు మండేల్లి రామకృష్ణ తదితరులు మాట్లాడారు .సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో కష్టపడి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు పరిస్థితులు దిగజారక ముందే ప్రభుత్వం మునిసిపల్ కార్మికుల సమ్మెకు పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమానికి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కే.చంద్రరావు, కోశాధికారి కే. కాటమరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి మండేల్లి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి అల్లం సరేంద్ర కుమార్, నాయకులు యు.నాగరాజు, మండేల్లి రామకృష్ణ, రౌతు రాజేష్, ధనాల రవి, కళింగ శ్రీను, బి.శివశంకర్, బొబ్బిలి రామాంజనేయులు, లక్కవరపు శ్రీను, రమణ, బాదంపూడి శంకర్, బైపే సుబ్బారావు, కళింగపట్నం శ్రీనివాస్ , ప్రవీణ్, చేపల సావిత్రి, సత్యవతి, వరలక్ష్మి,కోటమ్మ, తదితరులు నాయకత్వం వహించారు.

క్రీడలతో మానసికోల్లాసం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : క్రీడల వల్ల శారీకక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు గంజిమాల రామారావు అభిప్రాయపడ్డారు. శనివారం మండలంలోని యర్రంపేట కమ్యూనిటీ హాల్ వద్ద ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. యర్రంపేట, కుంతలగూడెం పంచాయితీలకు చెందిన టీంలకు యర్రంపేట గ్రామ సర్పంచ్ చాపల ఏసురత్నంతో కలిసి కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించటమే గాక ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించిందన్నారు. అందులో భాగంగా జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా యువతను ప్రోత్సయించటానికి ఎంపీపి స్వయంగా వాలీ బాల్ , క్రికెట్ ఆడారు. అనంతరం తిమ్మన్నకుంట గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి షేక్ నజీర్ అహ్మద్, కుంతలగూడెం గ్రేడ్ 5 కార్యదర్శి నాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బాజీ, వైయస్సార్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి గుండుమోలు మూర్తిరాజు , తిమ్మన్నకుంట వైయస్సార్ పార్టీ గ్రామ నాయకులు చవల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టులు అందజేత

విశాలాంధ్ర, లింగపాలెం: ఏలూరు జిల్లా లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 28 మందికి ఫాదర్ కాటం బల్తజార్ సహకారంతో నూతనమైన టీషర్ట్ లను పంపిణీ చేశారు. విద్యార్థులందరికీ ఒకే రంగు కలిగిన నూతన టీషర్ట్ లను పంపిణీ చేయడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉపాధ్యాయులు కాటం గస్పర్ మండల విద్యాశాఖ అధికారి కంఠ రామారావు చేతుల మీదుగా విద్యార్థులకు నూతన టీ షర్టులు శనివారం అందజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడ్డు కిశోర్, ఆర్ తులసి, తోట సతీష్, బెంజిమన్, కెవి సత్యనారాయణ, విద్యాకమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్మికుల వినూత్న నిరసన

విశాలాంధ్ర,జంగారెడ్డిగూడెం: రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారంతో 4 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు మున్సిపల్ కార్మికులు కళ్ళకు నల్ల రిబ్బన్ కట్టుకుని నిరసన తెలియజేశారు. ఐఎఫ్టియు నాయకులు కెవి.రమణ, ఎస్ రామ్మోహన్ లు ఏఐటియు సి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని నాలుగున్నర సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి తెలియజేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు వారి సమస్యలను పరిష్కరించలేదన్నారు. చేసేదిలేక వారు సమ్మె బాట పట్టారని తెలిపారు . ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోరికలను తీర్చాలని డిమాండ్ చేశారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి బొక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమకు రావాల్సిన ఎరియర్స్ చెల్లించాలని,తమకు అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని, తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ గౌరవ అధ్యక్షుడు ,సిపిఐ మండల కార్యదర్శి జెవి రమణ రాజు,పట్టణ అధ్యక్షుడు కొత్తూరి నాగేశ్వర రావు,రేలంగి నాగరాజు,పితాని సురేష్,తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -భీమవరం: రైతు సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల 8 9 10వ తేదీలలో రాజమండ్రిలో జరుగుతున్న సందర్భంగా శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్, సహాయ కార్యదర్శి ఎం.లక్ష్మీపతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ రంగారావు, గుత్తుల శివ, గంధం నారాయణ తదితరులు పాల్గొన్నారు

కోవిడ్‌పై అవగాహన

విశాలాంధ్ర -భీమవరం: ఉమ్మడి జిల్లా కోర్ట్ వారి ఆదేశాల మేరకు, భీమవరం 3వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి.శ్రీ సత్యా దేవి ఆధ్వర్యంలో శివరావు పేట కోర్ట్ ప్రాంగణంలో కోవిడ్ పునరాగమనం వల్ల న్యాయ శాఖ ఉద్యోగులకు, న్యాయవాదులకు, ఆయుష్ శాఖ వారి ద్వారా కోవిడ్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఎస్మాకు భయపడం



విశాలాంధ్ర - ఏలూరు : అంగనవాడీల సమస్యను పరిష్కరించకుంటే దేశవ్యాప్త ఉద్యమంగా మారుస్తామని మోడీ, జగన్‌ల భరతం పడతామని ఆల్ ఇండియా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఏఆర్ సింధు హెచ్చరించారు. అంగన్వాడీల సమ్మె 26వ రోజుకు చేరుకున్న దృష్ట్యా విజయవాడలో ప్రారంభమైన 24 గంటల రిలే దీక్షలు ప్రారంభించి, ఈరోజు రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాల్లో 24 గంటల రిలే దీక్షలు ప్రారంభించారు. ఆమె ఈరోజు ఏలూరులో దీక్షలను ప్రారంభిస్తూ ప్రసంగించారు. మహారాష్ట్రలో, కర్నాటకలో నెలల తరబడి సమ్మెలు చేసి అక్కడ బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచి అంగనవాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించుకున్నారని తెలిపారు. ఆ ఉద్యమాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో కూడా మీ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు గట్టిగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డబ్బులు లేవంటున్న జగన్ ప్రభుత్వం కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై ఎందుకు పోరాడడం లేదని ఆమె ప్రశ్నించారు. పోరాడకుంటే బానిసత్వం తప్ప విముక్తి లేదన్నారు. ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకొని ఎన్నికలయ్యాక మాట మార్చడం మోసం చేయడం పరిపాటిగా మారిందని, దోపిడీ వర్గ పార్టీలన్నీ కార్మిక వర్గాన్ని మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. కేరళలో వామపక్ష ప్రభుత్వం అంగన్వాడీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని అలాగే రిటైర్మెంట్ పెన్షన్ ఇస్తుందని తెలిపారు. దేశంలో అంబానీ, అదాని కార్పొరేట్ల ఆస్తులు ఆకాశానికి వెళుతున్నాయని పేదల పరిస్థితి దినదిన గండం నూరేళ్లు ఆయుష్షులా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పి భారతి మరియు ప్రాజెక్టు లీడర్లు స్వర్ణకుమారి కే సత్యవతి త్రివేణి నాగమణి విమల మొత్తం 30 మంది 24 గంటల రిలే దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ లింగరాజు, డి ఎన్ వి డి ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు కే విజయలక్ష్మి, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి జే గోపి తదితరులు పాల్గొన్నారు. ఏలూరు జనవరి 6 అంగనవాడి సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం యస్మా ప్రయోగించడాన్ని నిరసిస్తూ అంగన్వాడీలు భగ్గుమన్నారు. దీక్షా శిబిరం నుండి వందలాదిమంది ఫైర్ స్టేషన్ వద్దకు నిరసన ర్యాలీ చేశారు. అక్కడ మానవహారంగా నిలబడి డౌన్ డౌన్ జగన్ ప్రభుత్వం, అంగనవాడి సమ్మెపై అస్మాప్రయోగించటానికి తక్షణం రద్దు చేయాలని, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం సిగ్గు సిగ్గు అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు ఈ ర్యాలీకి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ లింగరాజు, ప్రధాన కార్యదర్శి డిఎన్విడి ప్రసాద్, వి సాయిబాబు, జె గోపి తదితరులు నాయకత్వం వహించారు.

మంచినీటి పైపు లైన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు కైకలూరులోని వైయస్ఆర్ జగనన్న గ్రీన్ విలేజ్ నందు 5.91 కోట్ల నిధులతో నిర్మించబోతున్న మంచినీటి పైపు లైను పనులకు జరిగిన భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు మాట్లాడుతూ మంచినీటి పైపు లైన్ పనులకు కొబ్బరికాయ కొట్టి మంచినీటి పైపు లైన్ పనులను లాంచనంగా ప్రారంభించారు. అనంతరం వైయస్ఆర్ జగనన్న గ్రీన్ విలేజ్లో శరవేగంగా నిర్మితమవుతున్న గృహ నిర్మణా పనులను త్వరిత గతిన పూర్తి చెయ్యాలని లబ్ధిదారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,జడ్పీటీసీ కూరెళ్ల బేబీ,సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి,జిల్లా ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ,ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ,జిల్లా వైయస్ఆర్ సేవాదళ్ అధ్యక్షులు బలే నాగరాజు, చావలిపాడు శ్రీను,కరేటి రాంబాబు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర చింతలపూడి: ఈనెల 8 9 10 తేదీల్లో రాజమండ్రిలో జరుగుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి దొంత కృష్ణ పిలుపునిచ్చారు చింతలపూడి మండలం ఎండపల్లి గ్రామంలో ఏపీ రైతు సంఘం సమావేశం జరిగింది ఈ సందర్భంగా దంత కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయడంలో విఫలం చెందిందని నల్ల రైతాంగ చట్టాలను తెచ్చి వాటిని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే రైతులు సంవత్సర కాలం పోరాటం చేసి వాటిని రద్దు చేసే వరకు ఉద్యమ చేసిన ఫలితంగా రద్దు చేస్తానని చెప్పి వాటిని బిజెపి పాలక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కరువు తాండవిస్తున్న మిచ్చిగా తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం చెందారని ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర రైతాంగ సమస్యలపై రాజమండ్రిలో జరుగుతున్న రైతు మహాసభల్లో చర్చించి ఈ సమస్యల పైన భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తారని కావున రాష్ట్రంలో ఉన్న రైతాంగం అంతా పాల్గొని ఈ మహాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య రైతు సంఘం మండల నాయకులు తక్కిలపాటి ప్రసాద్ జల్లెల కృష్ణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మునీర్‌ను పరామర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - వేలేరుపాడు : సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్‌ను సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి హేమ శంకర్‌తో పాటు పలువురు నాయకులు శనివారం పరామర్శించారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడి కోలుకున్న ఆయన్ను వేలేరుపాడులోని స్వగృహం లో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సుదీర్ఘంగా పార్టీకి ఎన్నో సేవలు అందించి అనేక పోరాటాలకు ముందుండి నడిపించిన మునీర్ త్వరగా పూర్తికా కోలుకొని మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కిందిస్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎంతోమంది నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఏలూరు ఏరియా కార్యదర్శి, ఏరియా కార్యవర్గ సభ్యులు కురెళ్ళ వరప్రసాద్, తెల్లాపు శ్రీను ఏలూరు 16వ డివిజన్ సభ్యులు కొండేటి రాంబాబు, మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి, ఉపాధ్యక్షురాలు గొర్లి స్వాతి, మా ఊరి విజయ, మహిళా సమాఖ్య ఏలూరు ఏరియా కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా తదితరులు ఆయన పరామర్శించారు. అనంతరం స్థానిక అంగన్వాడి వర్కర్స్ హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు.

ఆందోళనలకు రామకోటయ్య మద్దతు

విశాలాంధ్ర-నూజివీడు: పట్టణంలో శనివారం మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య సుడిగాలి పర్యటన చేశారు. అంగన్వాడి వర్కర్లు, న్యాయవాదులు, మున్సిపల్ వర్కర్లు చేస్తున్న ఆందోళనలకు తమ సంఘీభావం తెలిపారు . తొలిత నూజివీడు కోర్టు ప్రాంగణం వద్ద భూ హక్కులు చట్టానికి వ్యతిరేకంగా నిరసన దీక్ష చేస్తున్న న్యాయవాదులను రామకోటయ్య పరామర్శించి అనంతరం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద 24 రోజులుగా అందులో చేస్తున్న అంగన్వాడీ సిబ్బందికి రామకోటయ్య మద్దతు పద్ధతి తెలుపుతూ వారి ఆందోళనలో భాగమయ్యారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం నూజివీడు మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి రామకోటయ్య మద్దతు తెలిపారు.

గొల్లగూడెంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం గొల్లగూడెం నెం2 పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆకివీడు వాణి, ఉపాధ్యాయులు కొల్లి నాగ పరమేశ్వరీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం జరిగాయి. సాంప్రదాయ వస్త్రధారణ,బొమ్మల కొలువు,వంటకాలు, హరిదాసు,కృష్ణుని వేశం,పొంగలి వండడం, రంగవల్లీల పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారి 2 కె.శ్రీనివాసరావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాధరణతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మలకలపల్లి నాగు , దాసరి సత్యనారాయణ , తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సై సుధాకర్ బాధ్యతలు

విశాలాంధ్ర భీమడోలు: భీమడోలు ఎస్ఐగా యామన సుధాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నుండి బదిలీపై వచ్చిన ఎస్ఐ సుధాకర్ గతంలో కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కోడూరు, కలిదిండి, సీతానగరంలో విధులు నిర్వహించి బదిలీల్లో భాగంగా భీమడోలు ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని తెలిపారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
muthoot HOUSING FINANCE
రిజిస్టర్డ్ ఆఫీస్: టిసి నెం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్ రోడ్, తిరువనంతపురం-695034, CIN NO:U65922KL2010PLC025624, కార్పొరేట్ ఆఫీస్: 12/ఎ 01, 13వ అంతస్తు, పరినీ క్రిసెంజో, ప్లాట్ నెం.సి38 & సి39, బాంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (తూర్పు), ముంబై-400051, ఇమెయిల్ ఐడి: authorised.officer@muthoot.com

అనుబంధం-4 (రూల్ 8 (1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ సంతకందారు ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నెం.54 ఆఫ్ 2002) క్రింద, మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60రోజులు ముగిసిన తరువాత రుణగ్రహీత(ల)/హామీదారు(ల)కు డిమాండ్ నోటీసు జారీచేయబడినది. రుణగ్రహీత(ల)/హామీదారు(లు) మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలంచెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన భౌతికంగా ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం (రూ.) వర్తించుతమపరి వడ్డీ	స్వాధీనతా తేది
1.	LAN No. 11202123219 1. పితాని రవిశంకర్, 2. పితాని మంగతాయారు	29 సెప్టెంబర్, 2023	16 సెప్టెంబర్, 2023 నాటికి రూ.15,24,557/-	5 జనవరి, 2024

సెక్యూర్డ్ అసెట్(ల)/ స్థిరాస్తి(ల) వివరణ: షెడ్యూల్ "ఎ"-తనఖాపెట్టబడిన ఆస్తి యొక్కవివరణ-(స్థలం కోసం): పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం ఎఆర్‌ఓ, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ ఎక 6.49 సెంట్లు కలిగియున్న భూమి ఆస్తిని ప్లాట్లు నుండి ప్లాట్లలోకి విభజించబడింది ఆస్తి మొత్తం భాగం మరియు 400 చదరపు గజాలు =334.448చ.మీ.ల కలిగియున్న సైట్ ప్లాట్ నెం.ఏ-18కు చెందినది, ఆర్.ఎస్.నెం. 125/4, 36.3చ.గ.లు, సరిహద్దులుగా: తూర్పు: ప్లాట్ నెం.ఏ6లోని సైట్ 72.0అ.లు, ఉత్తరం: 33 వెడల్పు రోడ్డు 50.0 అ.లు, పడమర: 33 వెడల్పు రోడ్డు, 72.0 అ.లు, దక్షిణం: ప్లాట్ నెం.ఎ-17లోని సైటు 50.0అ.లు, షెడ్యూల్-"బి"-తనఖాపెట్టబడిన ఆస్తి వివరణ (ఫ్లాట్ కోసం): ఏ షెడ్యూల్ ఆస్తిలో నిర్మించిన గాయత్రి టవర్స్, రెండవ అంతస్తులోని డోర్ నెం.1-3-40/7 కలిగిన 736చ.అ.ల ఫ్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.7: సరిహద్దులు తూర్పు: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడిమెట్లు & ఉమ్మడి కారిడార్, పడమర: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై.

ప్రత్యేకించి రుణగ్రహీత(ల)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధ లావాదేవీలు జరుపరాదని & ఆస్తితో ఏవిధ లావాదేవీలు జరిపదలచిన వారు ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి పై డిమాండ్‌చేసిన మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది.08 జనవరి, 2024 | సం/-అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

పేదల పక్షపాతి జగన్: రఘురామ్

విశాలాంధ్ర - జగ్గంపేట : సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని కాకినాడ జిల్లా జెసియస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట పంచాయితీ పరిధిలోని నాలుగు సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన 35 సామాజిక పింఛన్లు పంపిణీని ఉప సర్పంచ్ బండారు రాజా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రఘురామ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ జగనన్న ఈ రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు పంపిణీ చేస్తున్నారన్నారు. జగనన్న పేదలకు చేసిన మేలు గతంలో మరే ఇతర ముఖ్యమంత్రి చేయలేదని, జగనన్నకు పేదలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గణేష్ బాబు, వైసిపి నాయకులు గొల్లపిల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చిట్టిమాని సత్యనారాయణ, టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, రామకుర్తి జగాలు, యస్‌పి గఫుర్, ఘుమాడ గణపతి,బోడా విజయ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్త జనసంద్రంలో వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య ఊహించని రీతిలో పెరుగుతోంది. ప్రతి శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడం తెలిసిన విషయమే. అయితే ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం. ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి విశ్వవ్యాప్తం కావడంతో ఇటీవలి కాలంలో శనివారం వస్తున్న భక్తుల సంఖ్య భారీ స్థాయిలో ఉంటోంది. తెల్లవారుజామున అర్చకులు స్వామి వారికి తొలి హారతి సమర్పించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. భక్తులు వేకువజాము నుంచే నాలుగు మాడ వీధుల్లో ప్రదక్షిణలు ప్రారంభించారు. భక్తులు ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకున్నారు. కొందరు భక్తులు కాలినడకన వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఎండలను దృష్టిలో పెట్టుకొని ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ళు, కార్పెట్లు వేసారు. భక్తులకు మజ్జిగ అందించారు.

మృతుల కుటుంబానికి బీమా సొమ్ము అందజేత

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : గోపవరంలో ఇటీవలే మృతిచెందిన వెలుగొట్ల దుర్గాప్రసాద్ కుటుంబానికి వైఎస్ఆర్ భీమా కింద వచ్చిన లక్ష రూపాయలను అందచేస్తున్న గోపవరం గ్రామ సర్పంచ్ కుంచే బుల్లియ్య. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొంకి ఏడుకొండలు, వైసీపీ నాయకులు కుంచే స్వామి, వెంకన్న, కిట్టు మరియు సచివాలయం సిబ్బంది, వాలంటీరీ పాల్గొన్నారు.

నేమాని భాస్కర్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర - రావులపాలెం : సాక్షి మీడియా మేనేజింగ్ ఎడిటర్ నేమాని భాస్కర్ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ పాలసీ సలహాదారులుగా నియమితులైన తర్వాత మొదటిసారి ఆయన స్వగ్రామం వానపల్లికి విచ్చేస్తున్న సందర్భంగా, ప్రభుత్వ విప్, కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గోపాలపురంలోని ఆయన స్వగృహంలో పుష్పగుచ్ఛము అందచేసి ,అభిమానుల మధ్య ఘనంగా నియోజకవర్గంలోకి స్వాగతించారు. మన నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ పాలసీ సలహాదారులుగా నేమాని భాస్కర్ ప్రయాణం ఎంతో గొప్పగా సాగాలి అని, మనమంతా గర్వపడాల్సిన గొప్ప వ్యక్తి అని జగ్గిరెడ్డి పేర్కొన్నారు.

వీఆర్వో, కార్యదర్శిలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని రామవరం గ్రామం సచివాలయం 1 పరిధిలో వాలంటీర్, వీఆర్వో, కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల పేద కుటుంబాలు ఇబ్బందులకు గురై నష్టపోతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ డిసెంబర్ 31వ తారీఖున రంగవల్లి నగర్ కళ్యాణం చిన్న మరిడియ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారాన్నారు. అతనికి రావలసిన బీమా పథకాలు గురించి అధికారుల వద్దకు వెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ కుటుంబం రోడ్డు పాలు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు విజృంభణ జిల్లా కార్యదర్శి కె సతీష్, రైతు కూలి సంఘం నాయకులు సురేష్, రంగవల్లి నగర్ నాయకులు సోమరాజు, దుర్గ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కాజులూరు విద్యార్థికి నగదు బహుమతి

విశాలాంధ్ర - కాజులూరు : భారతీయ ప్రమాణాల సంస్థ(బిఐఎస్) వారు నిర్వహించిన జాతీయ స్థాయి ఆన్లైన్ క్విజ్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరుకు చెందిన కొప్పిశెట్టి లక్ష్మీ దుర్గ రూ.1000/- నగదు బహుమతి పొందినది అని పాఠశాల బిఐఎస్ మెంటార్ చింతా నారాయణ మూర్తి విలేఖరులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ ప్రదర్శించడానికి పోటీపడాలని ప్రతిభ కనబరిచే కొద్దీ ప్రోత్సాహకాలు వాటంతట అవే వస్తాయని విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. విజేతను జెడ్‌పిటిసి వనుము సుబ్బారావు ఎంపిపి మాత భారతి మురళీ కృష్ణ కాజులూరు, గ్రామ ఉప సర్పంచ్ దండంగి చిన్నారావు, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కోన రాధాకృష్ణ మరియు సీనియర్ ఉపాధ్యాయులు కేవీవీ సత్య నారాయణ, పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ హరినాథ్, మిగిలిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సార బట్టిలపై ప్రతిరోజూ దాడులు: ఎస్సై

విశాలాంధ్ర - గోపాలపురం : అక్రమంగా నాటు సారాబటీలు ఏర్పాటు చేసి సారాయి తయారు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐకి సతీష్ కుమార్ హెచ్చరించారు. ఎస్పీ పి. జగదీష్, ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కరగపాడు గ్రామంలో దాడులు నిర్వహించారు. గోపాలపురం సబ్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ కుమార్ కి రాబడిన సమాచారం మేరకు గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కరగపాడు గ్రామము చివర నాటు సారా తయారీ కేంద్రము (బట్టి) పై దాడి చేసి సారా తయారు చేయుచున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని, అరెస్టు చేసి అతని వద్ద ఉన్న తయారుచేసిన 40 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని సారా తయారు చేయుటకు నిల్వ చేసిన 800 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి, సారా తయారు చేయుటకు ఉపయోగించిన గ్యాస్ స్టవ్ ను గ్యాస్ సిలిండర్ను మరియు పాత్రలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ ఐ కే సతీష్ కుమార్ ను సిబ్బందిని ఎస్పీ పి జగదీష్ అభినందించారు.

తెలుగుజాతి విలువలు తెలుసుకునేందుకు చక్కటి వేదిక

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత తరానికి తెలుగు జాతి నాయకులు విలువలు,విశిష్టత తెలుసుకోవడానికి చక్కటి వేదికగా ఈ వేడుకలు నిలిచాయని గుజరాత్ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిహెచ్ మానవేంద్రరాయ్ అన్నారు.శ్రీశ్రీ రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రబ్ది నీరాజనంగా, నన్నయ భారతాంధ్రీకరణకు వెయ్యేళ్ళ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లాలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో నందు ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రెండో రోజు శనివారం రాత్రి జరిగిన తెలుగు తోరణం సాంస్కృతిక 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి విలువలను మరింత పెంచేందుకు మనమంతా పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తెలుగు జాతి వైభవాన్ని, విలువలను కళావైభవాన్ని ఒక్క ప్రదర్శనలో చూపారని కొనియాడారు. ఈప్రదర్శన తిలకించినంత సేపు తాను భావోద్వేగానికి లోనయ్యానన్నారు.సినీనటుడు గౌతంరాజు మాట్లాడుతూ తెలుగు గడ్డమీద పుట్టడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా నన్నారు. ఈనృత్య ప్రదర్శన ద్వారా మన తెలుగు జాతి గౌరవాన్ని ఎక్కడికో తీసుకెళ్లారని చెప్పారు. దీనిని టీవీలో ప్రదర్శించి అందరికీ చూపాలని కోరారు. గైట్ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ఈభూపకం చూసి ఇక్కడ ఆర్టిస్టు ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసినట్లుందన్నారు. ప్రదర్శన చేసిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని కొనియాడారు.రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు లక్ష్మీపార్వతి మాట్లాడుతూ సాహిత్యానికి కళలకు నిలయమైన రాజమహేంద్రవరంలో తెలుగు వారికి మరపురాని విధంగా తెలుగు మహా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. బీజేపీ జాతీయ కార్యదర్శి వై. సత్యకుమార్ మాట్లాడుతూ తెలుగు తోరణం నృత్య ప్రదర్శన నభూతో నభవిష్యత్తు అన్నారు. భరత జాతి వైశిష్టంను దీని ద్వారా వివరించారని చెప్పారు. ప్రపంమంతా భారత్ వైపు చూస్తోందని ప్రపంచ దేశాల్లో మన దేశ గౌరవం పెరిగిందన్నారు. తెలుగు వారికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. తెలుగు విద్యార్థులు నాలెడ్జ్ ప్రొడ్యూసర్గా ఎదిగి దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలని కోరారు. రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని

గైట్లో అంబరాన్నంటిన తెలుగు వైభావం

భరత్ మాట్లాడుతూ తెలుగు జాతి తెలుగు జాతి ఔన్నత్యం పెంపొందిం చేలా తెలుగు మహాసభలతో పాటు గైట్ రజతోత్సవ వేడుకలను నిర్వహించడం హర్షణీయమన్నారు. రాజమహేంద్రవరం సహస్రాబ్ది ఉత్సవాలను రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామన్నారు. రాజమహేంద్రవరం విశ్వనగరంగా తీర్చిదిద్దే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. పిఎస్పి జోనల్ మేనేజర్ డి కె శ్రీవాత్సవ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రాంతీయ భాషలను ప్రోత్సహిస్తుందని, తాను కూడా తెలుగు నేర్చుకునేందుకు ప్రయత్నించి తెలుగులోనే మాట్లాడతా నన్నారు. అనంతరం పలువురు ప్రముఖులు విశిష్ట సేవా పురస్కారాలు ప్రదానం చేశారు.దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వెంకటేశ్వర స్వామి నాటకం, అల్లూరి సీతారామరాజు, పౌరాణిక,సాంఘిక నాటికలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణ రాజు(చైతన్యరాజు), ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, కిమ్స్, గైట్ మేనేజింగ్ డైరెక్టర్లు కె.రవికిరణ్ వర్మ పాల్గొన్నారు.

ఆటోలే ఉపాధి.. ఉచితం వల్ల గండి

విశాలాంధ్ర - మండపేట : వచ్చే ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని తెలంగాణలో మాదిరి ఏపీలో కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని రాజకీయ పార్టీలు హామీలు గుప్పిస్తున్నాయని దీనివల్ల తమ ఉపాధికి తీవ్ర విఘాతం కలుగుతుందని మండపేట ఆటో యూనియన్ల నాయకులు సన్మాల ధనరాజు, ఎస్‌డి సంధాని, బొచ్చా ప్రసాద్, పెనుమచ్చి సుకుమార్‌లు పేర్కొన్నారు. మండపేటలోని నాలుగు ఆటో యూనియన్ల సంయుక్త సమావేశం మండపేట ఏడిద రోడ్డులోని న్యూ బస్సు కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అధ్యక్షులు ధనరాజు మాట్లాడుతూ తమ ఉపాధికి గండి పడే ఈ పథక ఆలోచనలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటోలతో వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని ఈ పథకం అమలు అయితే ఆ కుటుంబాలన్నీ రోడ్డుపై పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఇప్పటికే ఫ్లెక్సీల పై ఉచిత ప్రయాణం హామీ అంటూ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ పథకం వల్ల చేకూరే నష్టాన్ని వివరించారు. ఫ్రీ బస్సు పథకాన్ని నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రకటించడాన్ని వారు తప్పు పట్టారు. ఒకరి పొట్ట కొట్టి వేరొకరికి లబ్ది చేకూరుస్తామనడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ఏ రాజకీయ పార్టీ అయినా తమ పొట్టలు కొట్టేందుకు ప్రయత్నిస్తే వారికి వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఏపీలో సుమారు 27 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారన్నారని పేర్కొన్నారు. ఫ్రీ బస్సు పథకాన్ని ఏ పార్టీ పెడితే ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి డిపాజిట్లు గల్లంతు చేస్తామని, పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఉచిత బస్సులు పథకాన్ని సహించేది లేదంటూ తేల్చి చెప్పారు. తాము త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ఆందోళనను సాగిస్తామని ఇదే బాటలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని యూనియన్లు పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఆర్ యూనియన్ ప్రెసిడెంట్ కొండా దుర్గారావు, కారుణమయా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సన్మాల ధనరాజు, ఐక్యకార్యాచరణ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ముమ్మిడివరపు ఆదినారాయణ, గణేష్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ బొచ్చా ప్రసాద్, అధ్యక్షులు ఎస్డి సంధాని, మంద్రు శ్రీనివాస్, ఇళ్ల ఆంజనేయులు, సీతానగరం ప్రసాద్, పైడిమళ్ళ రవి,కనికేళ్ల ప్రసాద్,కె.శ్రీనివాస్, యేలేటి శ్యామ్ సుందర్ బాబు, తాతపూడి విజయ్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం దుర్మార్గం

విశాలాంధ్ర- ఉంగుటూరు : తన అరాచకపాలనతో ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో ఓటమి కళ్ళముందే కనపడటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూర?త్వం పరాకాష్టకు చేరిందని జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్చార్జి పత్సమట్ల ధర్మరాజు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై 26రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించటంపై శనివారం ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం లాగా సేవా భావంతో అతి తక్కువ వేతనంతో సేవలందించే అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించటం శోచనీయమని మండిపడ్డారు. అంగన్వాడీల ఆత్మగౌరవానికి - జగన్ రెడ్డి అహంకారానికి మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో చివరికి అంగన్వాడీలే విజయం సాధిస్తారన్నారు. అంగన్వాడీ టీచర్లు , వర్కర్లు అడుగుతున్నవి అత్యంత న్యాయసమ్మతమైన డిమాండ్లేనన్నారు. అందులోనూ అంగన్వాడీలకు జగన్ రెడ్డి ఇచ్చిన హామీలనే నెరవేర్చమంటున్నారన్నారు.అది కూడా అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ల తరువాత అని గుర్తుచేశారు. జీ ఓ నెంబర్ రెండుతో అంగన్వాడీలను ప్రభుత్వ అత్యవసర సేవల్లోకి తీసుకురావడం దుర్మార్గమన్నారు. గౌరవ వేతనం తీసుకునేవారు ప్రభుత్వ ఉద్యోగుల కిందకి ఎలా వస్తారంటూ ప్రశ్నించారు. 26 రోజుల తరువాత అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులని ముఖ్యమంత్రికి గుర్తుకొచ్చిందా అని దుయ్యబట్టారు. అంగన్వాడీ ఉద్యమానికి మొదటినుంచి జనసేన పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని , అంగన్వాడీలకు తీసుకునే ఎలాంటి నిర్ణయాలకైనా జనసేన అండగా ఉంటుందని పత్సమట్ల ధర్మరాజుఅన్నారు.

పోటీకి సిద్ధంగా ఉన్నా: విఠల్‌రావు

విశాలాంధ్ర - కైకలూరు : నియోజకవర్గంలో 2024 ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ టిక్కెట్ పరిశీలనలో నాపేరే మొదటిదనీ పోటీకి సిద్ధంగా ఉన్నానని మాజీ శాసన మండలి సభ్యులు, కొల్లేరు సరస్సు అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కమ్మిలి విఠల్ రావు అన్నారు.శనివారం ఆయన ఇంటి వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భముగా కమ్మిలి విఠల్ రావు మాట్లాడుతూ టిడిపి పార్టీ లో సీనియర్ నాయకుడు గా వున్నానని రెండు సార్లు కైకలూరు నియజక వర్గం నుండి టిడిపి టిక్కెట్ ఇచ్చిందని స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యంద ని అన్నారు.అధిష్టానం ఎవరికి ఇంకా టిక్కెట్ కేటాయించిన పార్టీ గెలుపుకు కృషి చేస్తానని నిబద్ధత తో పని చేస్తానని అన్నారు.ఇంకా పార్టీ అధిష్టానం ఎవరికి టిక్కెట్ కేటాఇంచ లేదని తెలిపారు.ఇప్పటికే. కైకలూరు లో పార్టీ టిక్కెట్ కోసం కొందరు ప్రయత్నం చేస్తున్నారని దీంతో కార్యకర్తలు, అభిమానులు గందర గోళం లో వున్నారని వారికోసం నేను ఈ రోజు మీడియా ద్వారా ఈ విషయాన్ని తెలియచేస్తున్నాని అన్నారు.పార్టీ కోసం అనాడు ఎన్.టి. రామారావు,చంద్ర బాబు లకు నా గురించి తెలుసని ఒక వేళ నాకు గానీ లేదా నా మిసెస్ స్వర్ణలత కు గానీ టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తానని, ఇంకెవరి ఇచ్చిన నేను కట్టుబడి గెలుపుకు కృషి చేస్తానని నేను కింగ్ ను కాక పోయిన కింగ్ మేకర్ గానే వుంటా అన్నారు.ఈ కార్యక్రమంలో బార్య స్వర్ణ లతా, కేకే బాబు,అన్నాం రాంబాబు తది తరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై ఖాకిల కర్కశం

- దండాలు పెడుతూ వేడుకున్నా కరుణించని వైనం
- నాయకుల అరెస్టు

విశాలాంధ్ర-తణుకు: న్యాయమైన సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న ఆందోళన శనివారం తణుకులో ఉద్రిక్తమైంది. సమ్మెను విచ్చిన్నం చేసే క్రమంలో భాగంగా పోలీసులను అడ్డుబెట్టుకొని సచివాలయ ప్రైవేటు కార్మికులతో పనులు చేయించడానికి సిద్ధపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు స్థానిక మున్సిపల్ కార్యాలయం గేటు ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఒప్పంద కార్మి కులు సంఘం తణుకు శాఖ అధ్యక్షులు, ఏఐటియుసి నాయకులు, బొద్దాని నాగరాజు మాట్లాడుతూ తాము న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నామని, దీనిని విచ్చిన్నం చేసే చర్యలను ప్రోత్సహించొద్దంటూ పోలీసులను ప్రాధేయపడ్డారు. అయినప్పటికీ పోలీసులు కనికరించలేదు. నాయకులను కార్మికులను రోడ్డుపై ఈడ్చిపారేస్తూ జలుం ప్రదర్శించారు. మున్సిపల్ ఒప్పంద కార్మికుల సంఘం తణుకు శాఖ అధ్యక్షులు బొద్దాని నాగరాజును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించే ప్రయత్నం చేశారు. ఆ సమ యంలో మహిళా కార్మికులు అడ్డుకున్నారు. ఈ క్రమం లో మహిళలు అని కూడా చూడకుండా మహిళా కార్మికులను సైతం తోచి వేస్తూ నాయకులు నాగరాజు తో పాటు కొంతమంది నాయకులును అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. కార్మికులు పోలీసులకు ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంత జరు గుతున్నా పోలీసులు, మున్సిపల్ కమిషనర్ సచివా లయ ఉద్యోగులు వేడుక చూస్తూ ఉండిపోయారు. అరెస్టు చేసిన యూనియన్ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చివరకు పోలీసులు అరెస్టు చేసిన నాయకులను విడుదల చేశారు. దీంతో కార్మికులు చేస్తున్న ఆందోళన విరమించారు. అక్కడ నుండి అందరూ మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ, సిఐటియుసి, నాయ కులు బొద్దాని మురళీకృష్ణ, మందుల ముత్తయ్య, పివి ప్రతాప్, కామన మునిస్వామి, అజయ్ కుమారి, బంగారు లక్ష్మి, రాజు, గెద్దాడ అన్నపూర్ణ, ఉండ్రా జవరపు శ్రీరాములు, అర్జీ శివ పార్వతి, మార్లపూడి బర్నా, గూడేల వసంత, కొమ్మత్తుల రవికుమార్, బండి మణి, కార్మికులు తదితరులు ఉన్నారు.

రా కదిలిరా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

విశాలాంధ్ర-ఉండి: ఆచంటలో జరగనున్న రా కదలిరా కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, నాయకులు,కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఉండి లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు అధ్యక్షతన శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆచంటలో జరుగు రా కదిలిరా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని వారు తెలిపారు. ప్రస్తుత పాలనపై ప్రజలు విసుగు చెంది ఉన్నారని కొత్త పాలన కోసం ఎదురుచూస్తున్నారని వారు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే లందరూ తెలుగుదేశం పార్టీలోకి క్యూ కట్టుతున్నారని సొంత పార్టీ నాయకులే అధిష్టానం పై విరక్తి చూస్తున్నారంటే వారి పరిపాలన తీరు ఎలా ఉందో ప్రజలు గమనించాలని వారన్నారు. జనసేన ఇన్చార్జి జుత్తిగ నాగరాజు మాట్లాడుతూ. జనసేన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు ఇరు పార్టీలు నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఉమ్మడి పార్టీలు అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని వారు కోరారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో జనసేన టీడీపీ పార్టీపై వస్తున్న ఆరోపణలు సరికావని ఎన్నికలు సమీపించడంతో పార్టీ మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు విడివిడిగా తిరగాల్సి వస్తుందని ఇందులో ఎటువంటి మార్పు లేదని వారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో జనసేన టిడిపి అధికారం చేపట్టడం ఖాయమని వారు జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాసరావు, టౌన్ ప్రెసిడెంట్ కాగితే బుజ్జి, పేరిచర్ల బాలరాజు, కిన్నెర వెంకన్న, గు వెంకట సత్యనారాయణ, చెన్నంశెట్టి హరినాయుడు, కందుల రాధా బలరాం, మజ్జి కృష్ణ ప్రసాద్, ముగ్గళ్ళ సత్యనారాయణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి, యర్ర రవి, గ్రామ పార్టీ టౌన్ అధ్యక్షులు ఆరేపల్లి వెంకటేష్, పెద్దపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

బీసీలకు వెన్నుదన్ను తెలుగుదేశం పార్టీనే

విశాలాంధ్ర - రావులపాలెం : బీసీలకు వెన్ను దన్ను తెలుగుదేశంపార్టీనే అని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాకా జగన్ పాలనలో బీసీలు అధమస్థాయికి చేరారని కనీస రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావడానికే తెలుగుదేశం జయహో బీసీలి కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని అన్నారు. బీసీలు బలహీనులు కాదు బలవంతులే అని తెలుగుదేశం పార్టీ నిరూపించేలా పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్ర పాలనలో కీలకమైన బీసీ నేతలకు తెలుగుదేశం పార్టీ సమాజానికి అందించిందని వివరించారు. జగన్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయమే జరుగుతుందని 56 కార్పొరేషన్లు పెట్టామని డబ్బాలు కొట్టడం తప్పితే నిధులు ఇచ్చి వారికి అండగా నిలబడలేదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో స్వయం ఉపాధి పథకాలు గాని, ఆదరణ పథకం ద్వారా 90 శాతం రాయితీలతో పనిముట్లు అందించిందని గుర్తుచేశారు. అందుచేత బీసీలంతా ఏకమై అందరూ కదలి వచ్చి వైసీపిని రాష్ట్రం నుండి తరమికొట్టాలని సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, కాసా సాగర్, దొమ్మేటి శ్రీను, కోట వెంకటేశ్వరరావు, కడలి లచ్చన్న, అత్తిలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీతోనే భవిష్యత్తుకు భరోసా

విశాలాంధ్ర మండవల్లి: మండలం కానుకోల్లు గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో మండవల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారగాని వెంకట నాగేశ్వరరావు(కొండా),క్లస్టర్ కూనపరెడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ పర్యవేక్షణలో 2024 లో టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పాటు చేయగానే మన కుటుంబానికి వర్తించే సంక్షేమ పథకాలు " బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ " ద్వారా హామీ పత్రాలను మహిళలకు అందిస్తున్న టిడిపి యువ నాయకులు కొడాలి వినోద్, మాజీ జెడ్పిటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ వీరమల్లు నరసింహారావు. వారు మాట్లాడుతూ వైకాపా పాలనలో గ్రామాల్లో ఎక్కడ ఒక రోడ్డు వెయ్యకపోవటం వల్ల గుంతల రోడ్డులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని తెలిపారు.ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ క్షేమ సమాచారాలు అడిగి చంద్రబాబు అమలుపరిచే ఆరు పథకాలను కరపత్రాలు ద్వారా వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీకి మద్దతు పలకాలని ప్రజలను వారు కోరారు. కార్యక్రమంలో యాదవ సాధికారిక స్టేట్ కార్యదర్శి తలారి రాజేష్, జిల్లా రజక సాధికారిక డైరెక్టర్ వీరవల్లి శివయ్య, జిల్లా రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,మాజీ సర్పంచ్ గూడవల్లి కోటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పళ్లెం ఏడుకొండలు, యూనిట్ ఇంచార్జ్ కోసూరి మాణిక్యాలరావు,నాయుకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర -భీమవరం: మున్సిపల్ కార్మికుల నెరవధిక సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శనివారం జరిగిన మున్సిపల్ ఆఫీసు ముట్టడిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కిలారి మల్లేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా నాయకులు చెల్లబోయిన రంగారావు, సిఐటియు నాయకులు వాసుదేవరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పట్ల మొండి వైఖరి విరమించాలని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలి ,సమానపనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి, ఇంజనీరింగ్ స్కిల్ డెవలప్మెంట్ వారి వేతనాలు పెంచాలి. కార్మికులకు సౌకర్యాలు కొబ్బరినూనె, బట్టలు, చెప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాని, రమణ, బి.సత్యనారాయణ, ఎం. లక్ష్మీపతి, రెల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర,జీలుగుమిల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు. నియోజకవర్గ ఇంచార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి లు పాల్గొని నూతన పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. నవరత్నాల పథకంలో భాగంగా పెన్షన్లను మూడు వేల రూపాయలు పెంచడం జరిగిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన శ్రీమతి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా కోటాలో తనకు పోలవరం నియోజకవర్గం నుండి టికెట్ ఇవ్వడం జరిగిందని అభివృద్ధిని చూసి పోలవరం నియోజకవర్గంలో తనను గెలిపించాలన్నారు .నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వేజు వెంకటేశ్వరరావు. ఎంపీపీ కోరస పోచమ్మ. జడ్పిటిసి మల్లం వసంతరావు. వైస్ ఎంపీపీ సోమ గాని శ్రీనివాసరావు. వైస్ ఎంపీపీ 2 ఉప్పల లలిత కుమారి. వైసీపీ మండల కన్వీనర్ సంద ప్రసాద్. సచివాలయాల మండల కన్వీనర్ వనమా రామకృష్ణ. సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాసరెడ్డి. మరియు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు. వి.విధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు...

విశాలాంధ్ర ఏలూరు: జన్ భాగీధారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులకు భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ బావజాలంపై విద్యార్థినీ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించినట్లు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ రీజనల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ (ఆర్ఐఓ) కె. చంద్రశేఖరరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు శనివారం ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ భావజాలంపై వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు.ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ జూనియర్ కళాశాలల నుండి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటిల్లో గోపాలపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందీన విద్యార్థినీ కె. కృష్ణవేణి ప్రథమ బహుమతి, ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ పి.ఎన్. భానుజా ద్వితీయ బహుమతి, గోపాలపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన జి. శరణ్య తృతీయ బహుమతి పొందారు. వక్తృత్వ పోటీల్లో వై. జెస్సిక, జి. హారిక, డి. వసంతి ప్రదమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. చిత్రలేఖనంలో ఈ. భరతి, పి. దీపిక, జి. ప్రవల్లిక ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. క్విజ్ పోటీల్లో జి.ఎస్.ఎస్. నితీష్ బృందం, కె. వైష్ణవి బృందం, కెడి కుమార్ బృందం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు.ఈ కార్యక్రమాలను ఆర్ఐఓ కె. చంద్రశేఖరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.ఎం. ధనుంజయరావు, ఇతర కాలేజీ సిబ్బంది పర్యవేక్షించారు.

అంతరిక్ష ప్రయోగ ఫలితాలపై అవగాహన

విశాలాంధ్ర- ఉంగుటూరు : కైకరం హైస్కూల్లో శనివారం భారత అంతరిక్ష ప్రయోగ ఫలితాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గుళ్ల ప్రసాద రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇస్రో విశ్రాంతి సైంటిస్ట్ యాళ్ల శివప్రసాద్ విద్యార్థులకు భారతదేశంలో ఇస్రో సంస్థ ఏర్పాటు చేసిన దగ్గర నుంచి, ఇటీవల చంద్రయాన్ 3 వరకు మనదేశంలో జరిగిన అంతరిక్ష ప్రయోగాల గురించి వివరించారు .రాకెట్ ప్రయోగంలోని, వివిధ దశలు కక్ష్య లో ప్రవేశపెట్టే విధానం, వాటిని పంపించడం వల్ల మానవాళికి జరుగు ప్రయోజనాల గురించి వివరించారు.విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.విద్యార్థులను ప్రశ్నలు అడిగి ,సమాధానములు రాబట్టారు. విద్యార్థులు అంతరిక్ష పరిశోధనల పట్ల అవగాహన పెంచుకుని అంతరిక్ష ప్రయోగాలలో భారతదేశాన్ని అగ్రగామి దేశంగా నిలపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల విద్యాశాఖ అధికారి 2 కే .శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిష్యత్తులో స్పేస్ టెక్నాలజీకి అత్యంత ప్రాధాన్యత ఉన్నందున విద్యార్థులందరూ టెక్నాలజీ పట్ల అవగాహన పెంచుకొని వాటిని మానవాళి మంచి కొరకు ఉపయోగించి, భవిష్యత్తులో ఉన్నత వ్యక్తులుగా ఎదగాలని అభిలషించారు. అనంతరం సైంటిస్టు యాళ్ల శివప్రసాద్ ని ఎంఈఓ శ్రీనివాసులను సన్మానించారు. కుమార్, భువనేశ్వరి, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభ్యర్థి ఎవరైనా గెలిపించుకుంటాం

విశాలాంధ్ర- గోకవరం: వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎవరైనా సరే గెలిపించుకుంటామని రాష్ట్ర వైయస్సార్ ఎస్సీ సెల్ కార్యదర్శి వర్షాల ప్రసాదు అన్నారు. మండల కేంద్రమైన గోకవరంలో వైఎస్ఆర్సిపి నాయకుడు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ వరసాల కుమారి ప్రసాద్ స్వగృహంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీకి ఎవరికి టికెట్ ఇచ్చినా వారికి మేము పార్టీ విజయానికి కృషి చేసి అభ్యర్థిని గెలిపించుకుంటామని మాకు పార్టీ ముఖ్యమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కర్రీ సూరారెడ్డి బిజ్జి రాజు, మందపాటి సతీష్ కుమార్, మచ్చ మురళి పాల్గొన్నారు.